TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 50 | బుధవారం 17 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లు

# అందుబాటులో ఉంచాలి

- ధాన్యం దిగుబడిపైన సంపూర్ణ అవగాహన ఉండాలి
- రైతు వేదికలో విత్తనాలు అందుబాటులో ఉంచాలి
- సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలి
- పైలెట్ ప్రాజెక్ట్‌ను మరింతగా వినియోగించుకోవాలి
- వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింత పెంచుకోవాలి..
- ఏఐని మరింతగా వినియోగించాలి..
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. రైతు వేదికలో విత్తనాలు అందుబాటులో ఉంచాలని మార్గనిర్దేశం చేశారు. సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలని ఆదేశించారు. ఈరోజు(మంగళవారం) హైదరాబాద్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు.


వార్త 2లో



## ఆధార్ కార్డు దుర్వినియోగంపై పిటిషన్.. కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీం కోర్టు నోటీసులు

ఆధార్ కార్డుల దుర్వినియోగంపై దాఖలైన ఒక పిటిషన్‌పై సుప్రీం కోర్టు తాజాగా విచారణ చేపట్టింది. ఆధార్‌ను కేవలం ఐడీ ప్రూఫ్‌గా పరిగణించాలంటూ దాఖలైన పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. అశ్వినీ కుమార్ అనే న్యాయవాది ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఆధార్ కార్డు కేవలం ఐడీ ప్రూఫ్‌గా మాత్రమే వినియోగమయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్నికల సంఘానికి మార్గదర్శకాలు జారీ చేయాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు.

2



## టెలిగ్రామ్‌పై నిషేధం నిరర్థకం.. సైబర్ సెక్యూరిటీ రీసెర్చర్ నిసర్గ అధికారి

నీట్ పరీక్ష ముగిసేవరకూ టెలిగ్రామ్‌ను ఎవరూ వినియోగించకుండా కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక నిషేధం విధించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) సూచనల మేరకు పేపర్ లీక్ రిస్క్‌ను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ చర్యతో ప్రయోజనం ఉండదని సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు నిసర్గ అధికారి ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. సీబీఎస్ఈ ప్రశ్నపత్రాల మూల్యాంకనానికి ఉద్దేశించిన ఓఎస్ఎమ్ పోర్టల్‌లో భద్రతా లోపాలను గుర్తించిన నిసర్గ సంచలనానికి తెరతీసిన విషయం తెలిసిందే.

2



## రాహుల్ ఓ పెద్ద జోక్, రాజకీయ పరిపక్వత లేదు.. డీఎంకే విమర్శల దాడి

లోక్‌సభలో విపక్ష నేత, తమిళనాడులో తమ మాజీ భాగస్వామి రాహుల్ గాంధీ పై డీఎంకే (ఐవీఖ) ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాహుల్ గాంధీ ఒక పెద్ద జోక్ అంటూ విమర్శించింది. విపక్షాల ఐక్యతను ఆయన దెబ్బతీశారని ఆరోపించింది. అటు ఇండియా కూటమిలో, ఇటు తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రవర్తనను ప్రశ్నించింది. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల అనంతరం డీఎంకేతో పొత్తుకు కాంగ్రెస్ పార్టీ ఉద్వాసన చెప్పి విజయ్ సారథ్యంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే)కు మద్దతు తెలపడంపై డీఎంకే ఐటీ విభాగం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో విమర్శలు గుప్పించింది.

2

### నాకు సీఎం రేవంత్‌రెడ్డి

## సర్టిఫికెట్ అవసరం లేదు: కిషన్ రెడ్డి



తెలంగాణ అభివృద్ధిపై తమకు చిత్తశుద్ధి ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మెట్రో అంశంలో బీజేపీపై బురదజల్లుతున్నారంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-1కు కేంద్రం రూ.1250 కోట్లు ఇచ్చిందని గుర్తు చేశారు. దేశంలో మెట్రో రైలు ఫేజ్ 2, 3లకు ఎలా సహకరిస్తున్నామో.. హైదరాబాద్‌కూ అలాగే కేంద్రం సహకరిస్తుందని తెలిపారు

2



2

## భవానీపూర్ ఫలితాలపై హైకోర్టులో మమతా బెనర్జీ పిటిషన్

### తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి

## ఉన్నాం: కేంద్ర మంత్రి బండి సంజయ్



తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మెట్రో ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం కిషన్ రెడ్డికి లేదన్నారు. అర్థంలేని ఆరోపణలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ సర్టిఫికెట్ తమకు అవసరం లేదని వ్యాఖ్యానించారు. 'సర్' విషయంలో కాంగ్రెస్ గందరగోళం చేస్తోందని మండిపడ్డారు. బంగ్లాదేశ్ వాళ్లకు ఓటు ఇవ్వాలా అని ప్రశ్నించారు. ఇతర దేశాల వారి ఓట్లను తొలగించాలని కాంగ్రెస్ ఎందుకు డిమాండ్ చేయడం లేదని కేంద్ర మంత్రి నిలదీశారు.

వార్త 2లో

### హైదరాబాద్‌లో భారీ

## అగ్నిప్రమాదం..

### ఒక్కసారిగా మంటలు వ్యాపించి..

హైదరాబాద్,

హైదరాబాద్‌లోని మూసాపేట్ గూడ్స్ షెడ్ ప్రాంతంలో ఈరోజు (మంగళవారం) భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఎలక్ట్రానిక్ వాహనాలు నిల్వ చేసే గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గోదాం మొత్తం దట్టమైన పొగతో కమ్ముకుపోగా, మంటలు భారీగా ఎగసిపడుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.మంటలను అదుపులోకి తీసుకురావడానికి ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ గోదాంలో ఎలక్ట్రానిక్ వాహనాలు నిల్వ ఉండటంతో మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఈ ప్రమాదానికి గల కారణాలపై అధికారులు



ఆరా తీస్తున్నారు. అయితే గోదాంలో ఉన్న సామగ్రికి భారీగా నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.



2

### పలు ప్రాంతాల్లో ఏకకాలంలో

## దాడులు.. ఈగల్ ఫోర్స్ అదుపులో 19 మంది

2

## ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ నరహరి ఇంట్లో ఏసీబీ సోదాలు.. భారీగా అక్రమాస్తుల గుర్తింపు

హైదరాబాద్‌లో మరోసారి ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ మల్టీజోన్-2 కొంకరి నరహరి ఇంట్లో అధికారులు తనిఖీలు చేశారు. ఆయన కార్యాలయాలు, బంధువుల ఇళ్లల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో 13 చోట్ల సోదాలు జరుగుతున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. చార్మినార్‌తో సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు జరుగుతున్నాయి.సోదాల్లో భాగంగా భారీగా అక్రమాస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు.

2



# బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లు అందుబాటులో ఉంచాలి

**ధాన్యం దిగుబడిపైన సంపూర్ణ అవగాహన ఉండాలి**

**రైతు వేదికలో విత్తనాలు అందుబాటులో ఉంచాలి**

**సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలి**

**పైలెట్ ప్రాజెక్ట్‌ను మరింతగా వినియోగించుకోవాలి**

**వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింత పెంచుకోవాలి..**

**ఏఐని మరింతగా వినియోగించాలి..**

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. రైతు వేదికలో విత్తనాలు అందుబాటులో ఉంచాలని మార్గనిర్దేశం చేశారు. సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలని ఆదేశించారు. ఈరోజు(మంగళవారం)



హైదరాబాద్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 7 రకాల సన్న వడ్లను సబ్సిడీపైన ఇవ్వాలని మార్గనిర్దేశం చేశారు. భద్రాద్రి కొత్తగూడం దమ్మపేట మండలంలో ప్రారంభించిన పైలెట్ ప్రాజెక్ట్‌ను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.

### వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింత పెంచుకోవాలి..

వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింతగా పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఏఐని మరింతగా వినియోగించాలని నిర్దేశించారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని సాంకేతికతను పెంచుకోవాలని సూచించారు. సీడ్స్ నుంచి కొనుగోలు వరకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలని పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్‌ను బలోపేతం చేసుకోవాలని తెలిపారు. అన్ని వ్యవసాయ మందులకు సంబంధించి ఓ యాప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా బుక్ చేసుకునే యూరియాను రైతు వేదిక ద్వారా పంపిణీ చేయాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు యూరియా పంపిణీ బాధ్యతను అప్పగించాలని ఆదేశించారు. యూరియా, ఇతర ఎరువుల కేటాయింపులపై ఎప్పటికప్పుడూ కేంద్రప్రభుత్వానికి లేఖలు రాయాలని ఆదేశించారు.

### కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి..

రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయిన ఎరువులు మొత్తం తెలంగాణకే ఇచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎరువుల పరిస్థితిపైన అన్ని పార్టీల ఎంపీలతో ఓ సమావేశం నిర్వహించి పరిస్థితిని వివరించాలని సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఆధార్ కార్డు దుర్వినియోగంపై పిటిషన్.. కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీం కోర్టు నోటీసులు

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఆధార్ కార్డుల దుర్వినియోగంపై దాఖలైన ఒక పిటిషన్‌పై సుప్రీం కోర్టు తాజాగా విచారణ చేపట్టింది. ఆధార్‌ను కేవలం ఐడీ ప్రూఫ్‌గా పరిగణించాలంటూ దాఖలైన పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. అశ్వినీ కుమార్ అనే న్యాయవాది ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఆధార్ కార్డు కేవలం ఐడీ ప్రూఫ్‌గా మాత్రమే వినియోగమయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్నికల సంఘానికి మార్గదర్శకాలు జారీ చేయాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. పౌరసత్వం, స్థానికత, నివాస ధ్రువీకరణ పత్రంగా ఆధార్ వినియోగం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు ఉండాలని అభ్యర్థించారు. కొత్త ఓటర్ రిజిస్ట్రేషన్ దరఖాస్తులో డేట్ ఆఫ్ బర్త్‌కు ధ్రువీకరణగా ఆధార్ వినియోగం ఆధార్ చట్టంలోని సెక్షన్ 9 ప్రకారం చెల్లదని అన్నారు.ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదని స్పష్టమైన మార్గదర్శకాలు ఉప్పటికీ దుర్వినియోగం అవుతోందని అన్నారు. వయసు ధ్రువీకరణ, పౌరసత్వం, స్థానికత, స్కూలు అడ్మిషన్లు, ఆస్తుల కొనుగోళ్లు, బర్త్ సర్టిఫికేట్‌కు దరఖాస్తు వంటి సందర్భాల్లో ఆధార్ దుర్వినియోగం అవుతోందని ఆరోపించారు. దీనికి తోడుకు కొత్త ఓటర్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఫార్మ్-6లో కూడా పుట్టిన రోజు ధ్రువీకరణ, నివాసధ్రువీకరణ పత్రంగా దుర్వినియోగం అవుతోందని అన్నారు. కాబట్టి, ఆధార్‌ను కేవలం ఐడీ ప్రూఫ్‌గా పేర్కొంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలంటూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

## టెలిగ్రామ్‌పై నిషేధం నిరర్థకం.. సైబర్ సెక్యూరిటీ రీసెర్చర్ నిసర్గ అధికారి

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

నీట్ పరీక్ష ముగిసేవరకూ టెలిగ్రామ్‌ను ఎవరూ వినియోగించకుండా కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక నిషేధం విధించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) సూచనల మేరకు పేపర్ లీక్ రిస్క్‌ను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ చర్యతో ప్రయోజనం ఉండదని సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు నిసర్గ అధికారి ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. సీబీఎస్‌ఈ ప్రశ్నపత్రాల మూల్యాంకనానికి ఉద్దేశించిన ఓఎస్ఎమ్ పోర్టల్‌లో భద్రతా లోపాలను గుర్తించిన నిసర్గ సంచలనానికి తెరతీసిన విషయం తెలిసిందే. నిసర్గ ప్రతిభను గుర్తిస్తూ ఐఐటీ కాన్పూర్ అతడికి సీఐ3హబ్‌లో పరిశోధకుడిగా ఛాన్స్ కూడా ఇచ్చింది.టెలిగ్రామ్‌పై కేంద్రం తాత్కాలిక నిషేధం నేపథ్యంలో నిసర్గ ఎక్స్ వేదికగా స్పందించారు. పేపర్ లీక్‌లను అడ్డుకోలేని పరిస్థితి చివరకు టెలిగ్రామ్‌ను బ్యాన్ చేసే స్థితికి దారి తీసిందని వ్యాఖ్యానించారు. టెలిగ్రామ్‌పై నిషేధం అసాధ్యమని తేల్చి చెప్పారు. ప్రాక్సీలు, ఇతర సాధనాల ద్వారా ప్రభుత్వ నిషేధాలను అధిగమించే విధంగా టెలిగ్రామ్ నిర్మాణం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో అసలు టెలిగ్రామ్ లాంటి మెసేజింగ్ యాప్‌లపై నిషేధం సాధ్యమేనా? అన్న చర్చ మొదలైంది.

## రాహుల్ ఓ పెద్ద జోక్, రాజకీయ పరిపక్వత లేదు.. డీఎంకే విమర్శల దాడి

చెన్నై: అన్వేషనేత్రం ప్రతినిధి

లోక్‌సభలో విపక్ష నేత, తమిళనాడులో తమ మాజీ భాగస్వామి రాహుల్ గాంధీ పై డీఎంకే (ఐవీఖ) ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాహుల్ గాంధీ ఒక పెద్ద జోక్ అంటూ విమర్శించింది. విపక్షాల ఐక్యతను ఆయన దెబ్బతీశారని ఆరోపించింది. అటు ఇండియా కూటమిలో, ఇటు తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రవర్తనను ప్రశ్నించింది. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల అనంతరం డీఎంకేతో పొత్తుకు కాంగ్రెస్ పార్టీ ఉద్వాసన చెప్పి విజయ్ సారథ్యంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే)కు మద్దతు తెలపడంపై డీఎంకే ఐటీ విభాగం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో విమర్శలు గుప్పించింది. 'రాజకీయ ఉనికి కోసం కాంగ్రెస్ పోరాడుతున్న సమయంలో మేము వారిని భుజంపై పెట్టుకుని మోసాం. కానీ కొత్త బొమ్మ రాగానే వారు మాకు హ్యాండ్ ఇచ్చి వెళ్లిపోయారు' అని రాసుకొచ్చింది. రాహుల్‌ను ఒక పెద్ద జోక్‌గా అభివర్ణించింది.

### విరుచుకుపడిన మురసోలి..

డీఎంకే అధికారిక పత్రిక 'మురసోలి' సైతం తమ సంపాదకీయంలో రాహుల్‌పై విరుచుకుపడింది. ఇటీవల జరిగిన ఇండియా కూటమి సమావేశంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, విపక్ష పార్టీల్లో చీలికలు తలెత్తడానికి ఆయనే కారకుడని ఆరోపించింది. విపక్షాల ఐక్యత గురించి ఉపన్యాసాలు ఇస్తూ పలు రాష్ట్రాల్లో విపక్షాల ఐక్యతను బలహీనపరుస్తున్నది ఎవరని రాహుల్‌ను నిలదీసింది. కేరళలో వామపక్షాలు సైతం రాహుల్‌పై ఇటీవల చేసిన విమర్శలను ప్రస్తావించింది. ఎన్నికల ప్రచారంలో పినరయి విజయన్‌ను అరెస్టు చేయాలని రాహుల్ డిమాండ్ చేయడం, బీజేపీతో ఎల్‌డీఎఫ్ రహస్య అవగాహన కుదుర్చుకుందని ఆరోపించడంపై కమ్యూనిస్టు నేతలు నిలదీయడాన్ని 'మురసోలి' పత్రిక తమ సంపాదకీయంలో గుర్తుచేసింది. ప్రత్యర్థి బీజేపీకి బదులుగా సొంత భాగస్వామ్య పార్టీలను విమర్శించడానికే రాహుల్ ఆసక్తి చూపారనే అభిప్రాయాలకు ఆయన చర్యలు తావిస్తున్నాయని పేర్కొంది. పలు రాష్ట్రాల్లో అధికారంలోకి రావడం కోసం ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ప్రయోజనాలకు వ్యతిరేకంగా రాహుల్, కాంగ్రెస్ పదేపదే పనిచేస్తున్నట్టు ఆ సంపాదకీయం ఆరోపించింది. తమిళనాడులో కూటమి బ్యానర్‌పై పోటీ చేసి, సీట్లు గెలిచిన తర్వాత డీఎంకేను కాంగ్రెస్ వంచించిందని విమర్శించింది. కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం ఆమోదంతోనే టీవీకే సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతివ్వాలని కాంగ్రెస్ శాసనసభ్యులు నిర్ణయం తీసుకున్నారని తెలిపింది. రాహుల్ గాంధీ రాజకీయ అపరిపక్వత, నిలకడలేమి కారణంగానే ఇండియా కూటమిలో లుకలుకలు ఏర్పడ్డాయని తప్పుపట్టింది. కాగా, మురసోలి సంపాదకీయంపై కాంగ్రెస్ ఇంకా స్పందించలేదు. అయితే తమిళనాడులో ప్రజాతీర్పునకు అనుగుణంగానే కాంగ్రెస్ వ్యవహరించినట్టు ఆ పార్టీ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేశాయి.

## భవానీపూర్ ఫలితాలపై హైకోర్టులో మమతాబెనర్జీ పిటిషన్

కోల్‌కతా:

తృణమూల్ కాంగ్రెస్‌లో తలెత్తిన సంక్షోభం ఆ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న తరుణంలో భవానీపూర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఆ పార్టీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ మంగళవారంనాడు సవాలు చేశారు. కోల్‌కతా హైకోర్టులో ఈమేరకు పిటిషన్ దాఖలు చేశారు. టీఎంసీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన అనంతరం మమతాబెనర్జీ హైకోర్టును ఆశ్రయించడం ఇది రెండోసారి.భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇటీవల పోటీ చేసిన మమతా బెనర్జీ అక్కడి నుంచి ఓటమిపాలయ్యారు. బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో 15,105 ఓట్ల తేడాతో ఓడిపోయారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మే 4న ప్రకటించారు. బీజేపీ భారీ విజయం సాధించడంతో సువేందు అధికారి కొత్త ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు.

## నాకు సీఎం రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ అవసరం లేదు: కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ అభివృద్ధిపై తమకు చిత్తశుద్ధి ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మెట్రో అంశంలో బీజేపీపై బురదజల్లుతున్నారంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-1కు కేంద్రం రూ.1250 కోట్లు ఇచ్చిందని గుర్తు చేశారు. దేశంలో మెట్రో రైలు ఫేజ్ 2, 3లకు ఎలా సహకరిస్తున్నామో.. హైదరాబాద్‌కూ అలాగే కేంద్రం సహకరిస్తుందని తెలిపారుమెట్రో రైలు ప్రాజెక్టు ఆపాలని తానేందుకు చెబుతానంటూ కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అసహనం వ్యక్తం చేశారు. తాను వద్దంటే ఎక్కడా ప్రాజెక్టులు ఆగవన్నారు. తానెప్పుడూ తెలంగాణ ప్రయోజనాల కోసమే పని చేశానన్నారు. తెలంగాణలో కేంద్రం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో రూ. లక్షా 75 వేల కోట్లతో రహదారుల అభివృద్ధి చేస్తున్నామన్నారు. తెలంగాణ అభివృద్ధి తమ బాధ్యత అని ఆయన పునరుద్ఘాటించారు.తనపై సీఎం రేవంత్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ అనాలోచితంగా మాట్లాడుతున్నారన్నారు. తమకు రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ అవసరం లేదని చెప్పారు. అభివృద్ధి అంశంలో తమకు పాఠాలు నేర్పాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ నేతలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. తాను సీఎం రేవంత్‌కు కాదు.. ప్రజలకు జవాబుదారీని అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తాను పోరాటం చేశానని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఢిల్లీకి రెండుసార్లు తాను వచ్చి ధర్నా చేశానన్నారు. బిల్లు ఆమోదం పొందాకే ఆమరణ దీక్షను తాను విరమించానని వివరించారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం నాడు కేసీఆర్.. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖలు రాశానని తెలిపారు. రేవంత్ రెడ్డి కోరితేనే తాను అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు.మెట్రో విస్తరణ కోసం చురుగ్గా పనిచేయాలని.. గతంలోనే సీఎం రేవంత్‌కు లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. రేవంత్ అనుకుంటేనో.. నేను అడ్డుకుంటేనో ప్రాజెక్టులు ఆగవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అలా చేస్తుందేమో.. కానీ బీజేపీ మాత్రం అలా చేయదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కుండబద్దలు కొట్టారు.

## పలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు.. ఈగల్ ఫోర్స్ అదుపులో 19 మంది

హైదరాబాద్,

తెలంగాణలోని వివిధ కమిషనరేట్ల పరిధిలో గంజాయి, డ్రగ్స్ వినియోగంపై భారీగా ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఈగల్ ఫోర్స్ పలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా 19 మందిని ఈగల్ ఫోర్స్ అదుపులోకి తీసుకుంది. వారికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. 14 మందికి గంజాయి పాజిటివ్, మరో వ్యక్తికి గంజాయితోపాటు డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. పట్టుబడిన వారందరూ డ్రగ్స్ వినియోగించినట్లు విచారణలో అంగీకరించారని ఈగల్ ఫోర్స్ వెల్లడించింది. వీరందరిని డీ అడిక్షన్ సెంటర్లకు తరలించామని పేర్కొంది. వీరి తల్లిదండ్రులకు సమాచారం అందించామని తెలిపింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లతో పాటు మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఈగల్ ఫోర్స్ ఈ దాడులు చేసింది. ఈగల్ పోర్స్15 బృందాలను ఏర్పాటు చేసి వారి సమన్వయంతో ఈ ఆపరేషన్ నిర్వహించారు. విచారణలో గంజాయి, డ్రగ్స్ తీసుకున్న వారి నుంచి ఈగల్ ఫోర్స్ పలు కీలక విషయాలు రాబట్టింది. గోవాలోని వగటోర్ బీచ్ ప్రాంతాన్ని ఒక ముఠా కేంద్రంగా తీసుకుని కొకైన్, ఎండీఎంఏ, ఎల్ఎస్‌డీ, హ్యాష్ ఆయిల్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించింది. వాటిని బెంగళూరు, గోవా నుంచి హైదరాబాద్‌కు రవాణా చేస్తున్నట్లు కనుక్కొంది. సినీ పరిశ్రమలోని పలువురికి వీటిని విక్రయించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. సాంకేతిక విశ్లేషణ ద్వారా మొత్తం 44 మంది వినియోగదారులను ఈగల్ ఫోర్స్ గుర్తించింది.డ్రగ్స్ వినియోగదారులు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకతోపాటు గోవాలో ఉన్నట్లు విచారణలో ఈగల్ టీం కనుక్కొంది. డ్రగ్స్ కొనుగోలు కోసం వినియోగదారులు చక్రపాణి, హర్షిత్ రెడ్డిల ఖాతాలకు రూ.3.13 లక్షలకుపైగా నగదు బదిలీ అయినట్లు గుర్తించింది. 2019 లో వీరిద్దరు ఎన్‌డీపీఎస్ కేసులో అరెస్టయినట్లు ఈగల్ టీం వెల్లడించింది.

## తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్,

తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మెట్రో ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం కిషన్ రెడ్డికి లేదన్నారు. అర్థంలేని ఆరోపణలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ సర్టిఫికెట్ తమకు అవసరం లేదని వ్యాఖ్యానించారు. 'సర్' విషయంలో కాంగ్రెస్ గందరగోళం చేస్తోందని మండిపడ్డారు. బంగ్లాదేశ్ వాళ్లకు ఓటు ఇవ్వాలా అని ప్రశ్నించారు. ఇతర దేశాల వారి ఓట్లను తొలగించాలని కాంగ్రెస్ ఎందుకు డిమాండ్ చేయడం లేదని కేంద్ర మంత్రి నిలదీశారు.

### మావోయిస్టులు ఇక లేరు..

మావోయిస్టులు చివరికి సాధించింది ఏంటి అని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తుపాకీ గొట్టంతో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని.. అభం శుభం తెలియని మైనర్లు ప్రాణాలు కోల్పోయారన్నారు. చివరికి మావోయిస్టు సంస్థని నిషేధానికి గురయ్యేలా చేశారని వ్యాఖ్యానించారు. తుపాకీ గొట్టం ద్వారా ఏమీ సాధించలేమని మావోయిస్టు అగ్ర నేతలు కూడా గుర్తించారని.. కేంద్రానికి సహకరించి చాలామంది లొంగిపోయారన్నారు. మావోయిస్టులు ఇక లేరని అన్నారు. మావోయిస్టు భావజాలంతో ఏదైనా సాధిద్దాం అనే ఆలోచన ఉన్న వ్యక్తులు ఆ ఆలోచనలను విరమించుకోవాలని సూచించారు. తుపాకీ గొట్టం ద్వారా ఏమీ సాధించలేమని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

## ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ నరహరి ఇంట్లో ఏసీబీ సోదాలు.. భారీగా అక్రమాస్తుల గుర్తింపు

హైదరాబాద్,

హైదరాబాద్‌లో మరోసారి ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ మల్టీజోన్-2 కొంకరి నరహరి ఇంట్లో అధికారులు తనిఖీలు చేశారు. ఆయన కార్యాలయాలు, బంధువుల ఇళ్లల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో 13 చోట్ల సోదాలు జరుగుతున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. చార్మినార్‌తో సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు జరుగుతున్నాయి.సోదాల్లో భాగంగా భారీగా అక్రమాస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు. ల్యాండ్ డాక్యుమెంట్‌లు, బంగారు ఆభరణాలతో పాటు రూ.1.10 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. నరహరితో పాటు ఆయన తమ్ముడి నివాసంలో సోదాలు కొనసాగుతున్నాయి. తమ్ముడి ఇంట్లోనూ భారీగా ఆస్తులను అధికారులు గుర్తించారు. ఇప్పటికే స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలపై అన్నదమ్ముల నుంచి వివరాలు సేకరిస్తున్నారు.ల్యాండ్ అండ్ సర్వే డిపార్ట్‌మెంట్‌లో మల్టీ జోన్ 2 డిప్యూటీ డైరెక్టర్‌గా నరహరి కీలక విధులు నిర్వహిస్తున్నారు. భూమి సర్వే, సరిహద్దు వివాదాల పరిష్కారం, భూమి స్వాధీనం వంటి కీలక ఉద్యోగ బాధ్యతలను ఆయన నిర్వర్తిస్తున్నారు. గతంలో రంగారెడ్డి జిల్లాకి ఏడీగా కొంకరి నరహరి పనిచేశారు. దీంతో ఆ సమయంలో కూడా భారీగా అక్రమాలకు పాల్పడినట్టు ఏసీబీ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



అన్వేషనేత్రం

# ఓటరు నమోదు ప్రక్రియలో బీఎల్‌ఏల పాత్ర అత్యంత కీలకం: ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ, జూన్ 16: ఈ నెల 25వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) ఓటరు నమోదు ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) కీలక






బాధ్యతను నిర్వహించాల్సి ఉంటుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు.మంగళవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్‌ఏలు) ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటర్ల హక్కులను పరిరక్షించడంలో బీఎల్‌ఏల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు.దేశవ్యాప్తంగా అమలు చేయనున్న ూ×= ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలు అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి అర్హుడైన వ్యక్తి ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయడం ద్వారా దళితులు, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలు, యువత మరియు మహిళల ఓటు హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీఎల్‌ఏలకు ూ×= ప్రక్రియ విధివిధానాలు, ఓటర్ల నమోదు పద్ధతులు, ఎదురయ్యే సవాళ్లు, వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రతి బీఎల్‌ఏ తన బూత్ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి, అర్హులైన వారందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని, ఏవైనా లోపాలు లేదా సమస్యలు గుర్తించిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఓటర్ల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల సహకారంతో ఎదుర్కొంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ మండలాల బీఎల్‌ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితరత్న అవార్డు గ్రహీత, ప్రముఖ సంఘసేవకులు కీ.శే. శ్రీ మెండ మురళి గారి వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ గారు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ కీ.శే. మెండ మురళి గారు దళితుల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన, ప్రజాసేవ పట్ల అపారమైన అంకితభావంతో జీవితాంతం శ్రమించిన వ్యక్తి అని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన చూపిన సేవా మార్గం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెండ మురళి గారి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.







## విద్యార్థులకు తోడుగా... తల్లిదండ్రులకు భరోసాగా.. నిలుస్తున్న మన ప్రజా ప్రభుత్వం






.పుస్తకాలు, యూనిఫాం, షూలు, బ్యాగుల ఖర్చు నుంచి ఉపశమనం..
.27 లక్షల మంది విద్యార్థులకు యంగ్ ఇండియా స్టూడెంట్స్ కిట్లు.
.కార్పొరేట్ స్థాయి నాణ్యతతో ఉచిత విద్యా సామగ్రి..
.నాణ్యమైన సామగ్రితో విద్యార్థులందరికీ సమాన అవకాశాలు
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

















RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అసలు సమస్యలనొదిలి ఆర్భాటం!




నేడు భారతదేశంలో కాక్రోచ్ జనతా పార్టీ గురించి చర్చ జరుగుతున్నది. అన్ని రకాల మీడియా సంస్థలు విపరీతంగా ప్రచారం ఇస్తున్నాయి. అలాంటి ప్రచారం ఇవ్వడంలో, ఆ పార్టీ విధానాల్లో ప్రత్యేక ఏముంది, ఆ పార్టీ పుట్టుక ఎలా జరిగింది అన్న దాన్ని చూడాల్సి ఉంది. సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి 15– మే, –2026 నిరుద్యోగ యువతను 'బొద్దింకలు', సమాజ పరాన్నజీవులుగా సంబోధించారు. దానిపై విమర్శలు రావటంతో తన వ్యాఖ్యలను తప్పుగా వక్రీకరించారని, తాను నకిలీ, బోగస్ డిగ్రీలతో న్యాయవ్యవస్థలోకి ప్రవేశించిన వ్యక్తులను ప్రత్యేకంగా విమర్శించానని, నిరుద్యోగ యువతను కాదని ప్రధాన న్యాయమూర్తి తిరిగి 16–, 5–2026న వివరణ ఇచ్చారు. ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యపై వ్యంగ్యంగా స్పందించిన మాజీ అమ్ఆద్మీ పార్టీ సోషల్ మీడియా వ్యూహ కర్త అభిజిత్ దీప్కే 16– మే, –2026న కాక్రోచ్ జనతా పార్టీని స్థాపించినట్లు ప్రకటించాడు. తర్వాత ఒక్క రోజులోనే తనకు తానుగా పార్టీని ప్రకటించాడు. చేసిన ఒక వ్యాఖ్యపైన పార్టీ ప్రకటన చేయడం, అసలు పార్టీల ఏర్పాటునే అవహేళన చేసే విధంగా ఉంది. ప్రస్తుత సామాజిక వ్యవస్థ ఎడల అభిప్రాయం, ఆ వ్యవస్థలో ఉన్న వర్గాల స్వభావం, వ్యవస్థ మార్పు గురించిన అవగాహన, అందుకు అనుసరించే కార్యాచరణ ఒక పార్టీ ఏర్పాటుకి ఉండాల్సిన అంశాలు. వీటి ఎడల తన అవగాహనను కాక్రోచ్ జనతా పార్టీ ప్రకటించలేదు. యువత యొక్క, యువత చేత, యువత కోసం రాజకీయ ఫ్రంట్‌గా, ప్రజాస్వామ్యబద్ధమైనదిగా అభివర్ణించుకున్నది. నేటి వ్యవస్థ గురించి, దాని మార్పు గురించి సిజెపి మాట్లాడటం లేదు. ప్రజల మౌలిక సమస్యలను ప్రస్తావించడం లేదు. ఆర్థిక అసమానతల గురించి మాట్లాడటం లేదు. అంటే దాని అర్థం ఆర్థిక అసమానతలను, సంపద కేంద్రీకరణను, దోపిడీ చేసే వర్గాలను వ్యతిరేకించకపోవడమే. నేటి వ్యవస్థను సమర్థించడమే. సిజెపి ఐదు అంశాల ప్రణాళికను విడుదల చేసింది. 2. ఏదైనా చట్టబద్ధమైన ఓటు తొలగించబడితే చీఫ్ ఎన్నికల కమిషనర్‌ని 'ఉపా' చట్టం కింద అరెస్టు చేయాలి. 3. పార్లమెంట్ స్థానాలను పెంచకుండానే మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి. అన్ని కేబినెట్ పదవుల్లో వారికి 50% పదవులు కల్పించాలి. 4. స్వతంత్ర మీడియాకు మార్గం సుగమం చేయడానికి అదానీ గ్రూపు, రిలయన్స్ ఇండస్ట్రీస్ యాజమాన్యంలోని అన్ని మీడియా సంస్థల లైసెన్స్‌లు రద్దు చేయాలి. 5. ఒక పార్టీ నుండి మరో పార్టీకి ఫిరాయించే ఎంఎల్ఎ, ఎంపిలు 20 సంవత్సరాలపాటు ఎన్నికల్లో పాల్గొనకుండా, ప్రభుత్వ పదవులు చేపట్టకుండా నిషేధించాలి. ఇవన్నీ అన్ని అందరూ చేసే జనరల్ డిమాండ్లే. మహిళా రిజర్వేషన్లు, మరొక పార్టీలోకి ఫిరాయించిన వారి సభ్యత్వ రద్దు ఎన్నికల చట్టంలోనే ఉంది. కాకపోతే సిజెపి రిజర్వేషన్ల సంఖ్యను, ఎన్నికల్లో నిషేధపు సంవత్సరాల పెంపును మాత్రమే చెప్పింది. ఎన్నికల్లో, మంత్రి పదవుల్లో మహిళా రిజర్వేషన్లు అవసరమే. నేడు ఎన్నికల ఖర్చు వందల కోట్లతో కూడుకున్నది. ఒక పేద కుటుంబం మహిళ అంత డబ్బు ఖర్చు చేసి ఎన్నికల్లో గెలవగలదా! అసలు పోటీ చేయగలదా! ఎన్నికల్లో గెలిచిన సంపన్నవర్గాల మహిళలు, తమ వర్గ ప్రయోజనం కోసమే ఉన్నా, నేటి పితృస్వామ్య పురుషాధిక్య సమాజంలో మహిళా రిజర్వేషన్లు సమర్థనీయమే. కాక్రోచ్ జనతా పార్టీ సోషలిజం, లౌకిక ప్రజాస్వామ్య వంటి పదాలు ఉచ్ఛరించడం జరిగింది. ఆ పదానికి అర్థం తెలిసినట్లు లేదు. నేటి వ్యవస్థలో మార్పులేకుండా, గ్రామీణ పేదలకు భూ పంపిణీ జరగకుండా, పరిశ్రమలపై కార్మికుల భాగస్వామ్యం లేకుండా, సంపద సమాజపరం చేయకుండా, ఆర్థిక వ్యత్యాసాలు తొలగించకుండా సోషలిజం ఎలా సాధ్యం అవుతుంది. వీటి గురించి కాక్రోస్ జనతా పార్టీ మేనిఫెస్టోలోనే లేదు. దేశంలో నిరుద్యోగం 9% పైగా ఉంది. యువతలో ఇది 50% పైగా ఉంది. ప్రతి ఇద్దరు యువకుల్లో ఒకరు నిరుద్యోగిగా ఉన్నాడు. మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు కల్పిస్తానని వాగ్దానం చేసి పూర్తిగా విఫలమైంది. ఉద్యోగం లేక ఉపాధి దొరక్క యువత నిరాశ, నిస్పృహతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎంట్రన్స్ పేపర్ల లీకేజీ పరంపరలో భాగంగా నీట్ పేపర్ లీకేజీ బయటపడడంతో యువతలో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలనే డిమాండ్ ముందుకు వచ్చింది. దీన్ని గమనించిన సిజెపి సృష్టి కర్త అభిజిత్ దీప్కే అమెరికా నుండే విద్యా శాఖ మంత్రి రాజీనామాను డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాకు పిలుపు ఇచ్చారు. నేటి విద్యా వ్యవస్థవల్ల, పేపర్ లీకేజీల వల్ల నష్టపోతున్న నిరుద్యోగులు, విద్యార్థులు ఈ ధర్నాకు కదిలివచ్చారు. అభిజిత్ దీప్కే అంబేద్కర్, రాజ్యాంగం స్ఫూర్తి దాయకం అని చెప్పారు. విద్యాశాఖ మంత్రి రాజీనామాను డిమాండ్ చేశారు. శ్రీలంక, నేపాల్ జెడ్ జెన్ ఉద్యమాల వల్ల ప్రభుత్వాలు మారాయే తప్ప వ్యవస్థ స్వరూపంలో మార్పు జరగలేదు. ఆ ఉద్యమ నాయకులు ప్రజల మౌలిక సమస్యలకు, వ్యవస్థకు మధ్య ఉన్న సంబంధాన్ని విస్మరించారు. మరిన్ని కనుగొనండి తాజా వార్తలు సేవ ఆన్‌లైన్ వార్తాపత్రిక యాక్సెస్ తెలంగాణ వార్తల సేవ మౌలిక సమస్యల పరిష్కారం ప్రాధాన్యతను గుర్తించలేదు. అందుకే ప్రస్తుత వ్యవస్థల ప్రతినిధులుగా ప్రభుత్వాలు ఏర్పాటు చేశారు. ఫలితంగా ఆ దేశాల్లోని ప్రజల మౌలిక సమస్యలు యథాతథంగా కొనసాగుతున్నాయి. అన్నాఅజారే అవినీతికి వ్యతిరేకంగా 2011లో భారతదేశంలో పెద్దఎత్తున ఉద్యమం జరిపారు. అవినీతి వల్ల ఇబ్బందులుపడిన ప్రజలు విస్తృతంగా ఉద్యమంలో పాల్గొన్నారు. నేటి భారత సామాజిక వ్యవస్థలో అవినీతి అంతర్భాగమన్న దాన్ని అన్నా అజారే విస్మరించారు. వ్యవస్థకు వ్యతిరేకంగా చేయాల్సిన పోరాటం అవినీతి వ్యతిరేక పోరాటంగా మారింది. చివరికి ఉద్యమం ఎటువంటి ప్రయోజనం లేకుండానే ముగిసింది.

# బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

# రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

**ముంబయి :**

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్ఎస్ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ల శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా**

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్‌ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





**అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ల శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.**

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ–పేపర్ చందా ఈ–పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ఝఃం% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# రూపాయి చారిత్రాత్మక పతనం

## డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ఠ స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.



# రేషన్ షాపుల్లో 14 రకాల నిత్యావసర వస్తువులు అందించాలి

## కలెక్టరేట్ ఎదుట ఐద్వా ధర్నా





నల్లగొండ,జూన్ 16 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :

ప్రజా పంపిణీ వ్యవస్థను (పీడీఎస్) బలోపేతం చేసి రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా పౌర సరఫరాల అధికారి (డీఎస్ఓ)కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ.. నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నాయని అన్నారు. ప్రజల ఆహార భద్రతకు ప్రజా పంపిణీ వ్యవస్థ కీలకమని పేర్కొన్నారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు పప్పులు, వంటనూనె, చక్కెర, ఉప్పు, గోధుమలు, సజ్జలు, జొన్నలు, రాగులు, కందిపప్పు, మినపప్పు, శనగపప్పు, కారం పొడి, పసుపు తదితర వస్తువులను తక్కువ ధరలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాలను కోరారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ.. ప్రస్తుతం రేషన్ దుకాణాల ద్వారా పరిమిత సరుకులే అందుతున్నాయని, దీంతో పేద కుటుంబాలపై అదనపు భారం పడుతోందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలోని లోపాలను సరిదిద్ది, అర్హులైన ప్రతి కుటుంబానికి నాణ్యమైన సరుకులు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. మహిళలు, పేద కుటుంబాల జీవన వ్యయం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో రేషన్ వ్యవస్థను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ధర్నాలో పాల్గొన్న మహిళా సంఘం నాయకులు, కార్యకర్తలు రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువుల సరఫరాను వెంటనే అమలు చేయాలని నినాదాలు చేశారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అనురాధ, జిట్ట సరోజ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి చానబోయిన నాగమణి, ఎస్కే సుల్తానా, కారంపొడి ధనలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు గోలి వెంకటమ్మ, భవురోజు ఇందిర, కౌసల్య, ఫాతిమా, సైదమ్మ, భాగ్య, అలివేలు, శశికళ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: నారి ఐలయ్య

నల్లగొండ, జూన్ 16 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :

విద్య, వైద్య రంగాల్లో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టాలు తేవాలి మహబూబ్‌నగర్, జూన్ 17: విద్యా, వైద్య రంగాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. ఈ నెల 20, 21, 22 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్న వ్యవసాయ కార్మిక సంఘం నాలుగో రాష్ట్ర మహాసభల కరపత్రాలను మంగళవారం స్థానిక దొడ్డి కొమురయ్య భవన్‌లో విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి.బి.జి. రాంజీ చట్టాన్ని రద్దు చేసి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. విద్య, వైద్యం, నిరుద్యోగం, గృహాలు, ఇంటి స్థలాలు, రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువుల పంపిణీ వంటి ప్రజా సమస్యలపై ఈ నెల నుంచి ఆగస్టు వరకు క్షేత్రస్థాయి పర్యటనలు, ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక పాఠశాలల్లో తరగతి గదులు, ఫర్నిచర్, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, క్రీడా సామగ్రి, గ్రంథాలయాలు లేకపోవడంతో పాటు వసతి గృహాల్లోనూ కనీస సౌకర్యాలు లేవని పేర్కొన్నారు. అయినప్పటికీ విద్యారంగానికి బడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేయడం లేదన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న లక్షలాది మంది విద్యార్థుల నుంచి ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వం తెలిసీ ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురాకపోవడం విచారకరమన్నారు. దీనిపై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,




కళాశాలలు, హాస్టళ్లలో పర్యటనలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. వైద్యరంగంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, నర్సులు, సాంకేతిక సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, నిధుల లేమి కారణంగా ప్రజలు ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. కార్పొరేట్ ఆస్పత్రుల అధిక ఫీజులతో ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొంటూ ప్రైవేటు ఆస్పత్రుల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకూ తీవ్రతరమవుతోందని, ఇప్పటికే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులోనూ ప్రభుత్వం వెనుకబడి ఉందని విమర్శించారు.

రేషన్ దుకాణాల ద్వారా వ్యక్తికి ఆరు కిలోల బియ్యం మాత్రమే ఇస్తున్నారని, అదనంగా 14 రకాల నిత్యావసర సరుకులు అందించాలని కోరారు. ఆరు గ్యారంటీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదన్నారు. ఉపాధి హామీ పథకంలో 150 రోజుల పని, రూ.400 కూలీ, భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ.12 వేల ఆర్థిక సాయం, కౌలు రైతులకు రూ.15 వేలు, మహిళలకు రూ.2,500, రూ.500కే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు రుణాలు తదితర హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని ఆరోపించారు. జూన్ 20, 21, 22 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల్లో వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల లింగస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, దండంపల్లి సరోజ, కంబాలపల్లి ఆనంద్, జటావత్ రవి నాయక్, జిల్లా నాయకులు పాలడుగు నాగార్జున, గండమల్ల రాములు, చెరుకు పెద్దలు, రేమిడాల పరశురాములు, పెంటమల్ల సుకన్య, మన్నె బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# రెండో దశ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

తెలంగాణ రాష్ట్రానికి దూరదృష్టి కలిగిన ముఖ్యమంత్రి గారు హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ అంశంలో ఎంతో గొప్ప ప్రయత్నం చేస్తున్నారు. భారతదేశంలోనే హైదరాబాద్ రెండో అతిపెద్ద అభివృద్ధి చెందుతున్న నగరంగా ఎదుగుతున్న ఈ సమయంలో, తెలంగాణ గుండెకాయ అయిన హైదరాబాద్ నగర ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో మెట్రో రెండో దశ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు తెలిపారు.

30 వేల కోట్ల ప్రాజెక్టు 15 వేల కోట్లకు

మెట్రో మొదటి దశను ఎల్‌అండ్‌టీ సంస్థ పూర్తి చేసిన తర్వాత, ఆ సంస్థ భారీ అప్పులతో నష్టాల్లో నడుస్తున్న కారణంగా రెండో దశ విస్తరణకు ముందుకు రావడం కష్టమైపోయిందన్నారు. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి గారు దూరదృష్టితో ఆలోచించి, సుమారు ముప్పై వేల కోట్ల విలువైన మెట్రో ప్రాజెక్టును పదిహేను వేల కోట్లకు తెలంగాణ ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావడానికి గొప్ప నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్బీఐ గ్యారెంటీతో సుమారు పదమూడు వేల ఐదు వందల ముప్పై తొమ్మిది కోట్ల రూపాయలను నాలుగు శాతం వడ్డీతో సమీకరించి, మెట్రోను ప్రజలకు మరింత ఉపయోగకరంగా, లాభదాయకంగా మార్చే దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వం టేకోవర్ చేసిన మొదటి రోజు నుంచే మెట్రో లాభాల్లోకి వచ్చేలా ప్రణాళికలు రూపొందించడం నిజంగా అభినందనీయమన్నారు.

కేంద్రం అడ్డుకుంటోంది: కిషన్ రెడ్డిపై విమర్శలు

హైదరాబాద్ నగర అభివృద్ధి, ప్రజల ప్రయాణ సౌకర్యం, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గారు చేస్తున్న ఈ కృషిని రాష్ట్ర ప్రజలందరూ అభినందిస్తున్నారని చెప్పారు. అయితే తెలంగాణ ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును తట్టుకోలేక కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు ఈ నిధుల విడుదలను అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారని తెలిపారు.అప్పట్లో డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన జైపాల్ రెడ్డి గారు హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు కేంద్ర సహకారం అందించి నగర అభివృద్ధికి తోడ్పడ్డారని గుర్తుచేశారు. కానీ నేడు తెలంగాణ ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వం సహకరించకుండా వ్యవహరించడం బాధాకరమన్నారు.

కేటీఆర్‌పై నిలదీత

కిషన్ రెడ్డి గారిని ప్రశ్నించాల్సిన సమయంలో బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ గారు రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని విమర్శించడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రెండో దశ మెట్రో విస్తరణకు అనుమతి ఇవ్వాల్సింది కేంద్ర ప్రభుత్వమే. అలాంటప్పుడు కేంద్రాన్ని ప్రశ్నించకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని అన్నారు."కేటీఆర్ గారిని మేము సూటిగా అడుగుతున్నాం --- మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్రం అడ్డంకులు సృష్టిస్తున్న విషయం నిజం కాదా? తెలంగాణ ప్రజలకు అవసరమైన ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు తీసుకురావడంలో బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులను ప్రశ్నించాల్సిన బాధ్యత మీపై లేదా?" అని ప్రశ్నించారు.

రేవంత్ రెడ్డి నిరయం చారిత్రాత్మకం

మా ముఖ్యమంత్రి గారు తెలంగాణ ప్రయోజనాల కోసం నిజాయితీగా, చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని కొనియాడారు. ముప్పై వేల కోట్ల విలువైన ఆస్తిని పదిహేను వేల కోట్లకు రాష్ట్రానికి సంపదగా తీసుకురావడం సాధారణ విషయం కాదని, ఇది తెలంగాణ భవిష్యత్తుకు పెట్టుబడని అన్నారు.రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రజలు ఎవరు తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారో, ఎవరు రాజకీయాల కోసం అడ్డంకులు సృష్టిస్తున్నారో స్పష్టంగా గుర్తిస్తారని, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే శక్తులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారుఅసెంబ్లీలోనే కేటీఆర్ గారు గతంలో కేంద్ర మంత్రులను కలిసేందుకు సమయం ఇవ్వడం లేదని, కేంద్రం స్పందించడం లేదని చెప్పిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు ఎన్నిసార్లైనా ఢిల్లీ వెళ్లి రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతున్న సమయంలో ఆయన ప్రయత్నాలను అభినందించాల్సింది పోయి విమర్శించడం సరైంది కాదన్నారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ చేతుల్లోకి అప్పగించే విధానాన్ని అనుసరిస్తున్న సమయంలో, తెలంగాణలో మాత్రం ప్రైవేట్ రంగంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మెట్రో ప్రాజెక్టును ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొచ్చి ప్రజల ప్రయోజనాల కోసం లాభదాయక మార్గంలో నడపాలని ముఖ్యమంత్రి గారు




ప్రయత్నించడం నిజంగా అభినందనీయమన్నారు. ఈ ప్రయత్నం విజయవంతమైతే తెలంగాణ చరిత్రలో రేవంత్ రెడ్డి గారి పేరు ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుందన్నారు.


కిషన్ రెడ్డికి సూటి ప్రశ్న

"మేము కిషన్ రెడ్డి గారిని సూటిగా అడుగుతున్నాం --- మీరు తెలంగాణ ప్రజల అభివృద్ధికి సహకరిస్తారా? లేక తెలంగాణ చరిత్రలో అభివృద్ధిని అడ్డుకున్న వ్యక్తిగా నిలిచిపోతారా? రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాల కోసం చేస్తున్న ఈ గొప్ప ప్రయత్నానికి అడ్డంకులు సృష్టించకుండా, వెంటనే మెట్రో నిధుల విడుదలకు సహకరించాలి" అని డిమాండ్ చేశారు.తెలంగాణ సమాజానికి విజ్ఞప్తి చేస్తూ, బీజేపీ అయినా, బీఆర్ఎస్ అయినా --- ప్రజల ప్రయోజనాల కంటే రాజకీయ లాభనష్టాలనే ముఖ్యంగా చూస్తున్న శక్తులను ప్రజలు గుర్తించాలని, తెలంగాణ అభివృద్ధి, హైదరాబాద్ భవిష్యత్తు, ప్రజల ప్రయాణ సౌకర్యం వంటి అంశాలను రాజకీయ కుట్రలకు బలి చేయకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి తెలంగాణ పౌరుడిపై ఉందని అన్నారు.

30,000 కోట్ల విలువైన హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం కేవలం ?15,000 కోట్లకే టేకోవర్ చేసింది.ఈ టేకోవర్ కోసం అవసరమైన ?13,539 కోట్ల నిధులను ప్రభుత్వం గ్యారెంటీతో కేవలం 4% వడ్డీకే =దీ× ద్వారా సమీకరించింది.దీంతో ప్రజలపై అదనపు భారం లేకుండా, ప్రభుత్వానికి దీర్ఘకాలికంగా వేల కోట్ల రూపాయల ఆదా కలగనుంది.ప్రైవేట్ చేతుల్లో ఉన్న కీలక మౌలిక వసతిని ప్రజల ఆస్తిగా మార్చి, భవిష్యత్ తరాలకు భద్రపరిచిన నిర్ణయం ఇది.ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న మరో దూరదృష్టి నిర్ణయం.

--- ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు.



నకిరేకల్ నియోజకవర్గం :-

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన దేశబోయిన మల్లేష్ గారు ప్రమాదవశాత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి....మరియు అనారోగ్యంతో మృతి చెందిన కురుకుల వెంకన్న గారి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన, ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..



# మిర్యాలగూడలో అర్ధరాత్రి 'ఆపరేషన్ చెబుత్ర'

## 78 మంది పోలీసుల అదుపులోకి.. 10 ద్విచక్ర వాహనాల స్వాధీనం

## ఆరు ధాబాల నిర్వాహకులపై కేసులు

నల్లగొండ,జూన్ 16 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ లక్ష్యంగా మిర్యాలగూడ పట్టణంలో సోమవారం అర్ధరాత్రి పోలీసులు 'ఆపరేషన్ చెబుత్ర' నిర్వహించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ ప్రత్యేక తనిఖీల్లో రాష్ట్ర రహదారి-02 వెంబడి ఉన్న ధాబాలు, విడిది గృహాలు, హోటళ్లు, టీ దుకాణాలు, రద్దీ కూడళ్లు, అనుమానాస్పద ప్రాంతాలు, రాత్రివేళ యువకులు ఎక్కువగా గుమిగూడే ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తుల వివరాలు సేకరించడంతో పాటు వాహనాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 78 మందిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారి వివరాలు నమోదు చేసి అవగాహన కల్పించిన అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి పంపించారు. భవిష్యత్తులో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన ఆరు ధాబాల నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో ముగ్గురు సీఐలు, నలుగురు ఎస్సైలు, 20 మంది శాంతిభద్రతల సిబ్బంది, 10 మంది ప్రత్యేక బృంద సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, అక్రమ మద్యం రవాణా, పేకాట, మహిళల వేధింపులు, రాత్రివేళ అనుమానాస్పద సంచారాన్ని ఏమాత్రం సహించబోమన్నారు. ధాబాలు, విడిది గృహాలు, హోటళ్లను అడ్డాగా చేసుకుని నేరాలకు పాల్పడే వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై దృష్టి పెట్టాలని, అర్ధరాత్రి వరకు బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలు, చెడు అలవాట్ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. జిల్లావ్యాప్తంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు, గాలింపు చర్యలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.



# ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేయాలి : మంత్రి కోమటిరెడ్డి

**ఈనెల 23 నుంచి 25 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు**

**ఆలయ కమిటీ నుంచి మంత్రికి ఆహ్వానం...**

**పోస్టర్,కరపత్రాల ఆవిష్కరణ**



**నల్లగొండ,జూన్ 16 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

కనగల్ మండలం ధర్వేశిపురంలో ఈనెల 23 నుంచి 25 వరకు నిర్వహించనున్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఈనెల 24న జరిగే అమ్మవారి కల్యాణోత్సవానికి హాజరుకావాలని కోరుతూ ఆలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు హైదరాబాద్‌లో మంత్రిని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలను సంప్రదాయబద్ధంగా, వైభవంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కె. భాస్కర్, కార్యనిర్వాహణ అధికారి అంబటి నాగిరెడ్డి, ఆలయ అర్చకులు నాగోజు మల్లాచారి, గాదె దామోదర్‌రావు, ధర్మకర్తలు, పాలకవర్గ సభ్యులు పాలకూరి సత్యనారాయణ, చెనగోని రమేష్, మేకల గణేష్‌మోహన్, నీలకంఠం యాదయ్య, కప్పి పరమేష్, కంచరకుంట శంకర్‌రెడ్డి, గజ్జి సైదులు, ఊరే మహేష్, కడమంచి శ్రీను, తిరుపతయ్య, రమణ, నేలగందరాసి ముత్తయ్య, ఆలయ సిబ్బంది చంద్రయ్య, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# అవయవదానంతో ఆరుగురికి ప్రాణం.. ఇద్దరికి చూపు

**నల్లగొండ, జూన్ 16 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

మరణానంతరం కూడా పలువురి జీవితాల్లో వెలుగులు నింపిన అవయవదాత సూరా రవికుమార్‌కు స్థానికంగా ఘనంగా నివాళులర్పించారు. నల్లగొండ జిల్లా చర్లపల్లి గ్రామానికి



చెందిన రవికుమార్ (40) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారణ అయ్యారు. ఈ విషాద సమయంలో ఆయన తల్లి కలమ్మ, భార్య ప్రబంధ, సోదరులు రేణుకుమార్, జగదీష్ మానవతా దృక్పథంతో అవయవదానానికి అంగీకరించారు. జీవన్‌దాన్ కార్యక్రమం ద్వారా నిర్వహించిన అవయవ సేకరణలో ఒక కాలేయం, రెండు మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, రెండు నేత్రపొరలను సేకరించారు. ఈ అవయవాల మార్పిడి ద్వారా ఆరుగురికి ప్రాణదానం లభించగా, ఇద్దరు కార్నియా బాధితులకు చూపు అందింది. అవయవాల సేకరణ అనంతరం మృతదేహాన్ని చర్లపల్లికి తీసుకురాగా కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అశోక్‌రెడ్డి మాట్లాడుతూ, ఒక కుటుంబం తమ వ్యక్తిగత విషాదాన్ని పక్కనబెట్టి పలువురి ప్రాణాలను కాపాడే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. అవయవదానం పట్ల సమాజంలో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అవయవదాన సంఘం జాతీయ అధ్యక్షుడు లయన్ ఎల్‌వీ కుమార్ మాట్లాడుతూ, రవికుమార్ కుటుంబం చూపిన ఉదారత సమాజానికి ఆదర్శమన్నారు. వారి సేవలను గుర్తిస్తూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్, శీతలీకరణ పెట్టె సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కేవీ ప్రసాద్ మాట్లాడుతూ, రక్తదానం, అవయవదానం ఎంత గొప్పవో, మరణానంతరం నేత్రదానం, దేహదానం కూడా అంతే గొప్పవని చెప్పారు. అవయవదానం, నేత్రదానం, దేహదానం గురించి మరింత సమాచారం కోసం సమన్వయకర్త చంద్రశేఖర్ చిరునోములను 9948134299 నంబరులో సంప్రదించాలని ఐ డొనేషన్ సెంటర్ ప్రతినిధులు తెలిపారు.

డి ఎస్ సి –2008 కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలి. డి ఈ ఓ గారికి డిటిఎఫ్ వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.



సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ : 16 (అన్వేషనేత్రం): డీఎస్సీ 2008 కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు ఏప్రిల్ మరియు జూన్ మాసములకు జీతాలు చెల్లించుటకు గాను ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసినది. కావున జిల్లా విద్యా శాఖాధికారి అనుబంధ ఉత్తర్వులు విడుదల చేసి వారికి వెంటనే జీతాలు అందేలా చర్యలు చేపట్టాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా శాఖ పక్షాన వారికి వినతి పత్రం సమర్పించారు. అదే విధంగా వారికి జూన్ 12 నుండి పునర్నియామక పత్రాలు అందజేయవలసినదిగా విజ్ఞాపక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ ఉమర్, పాల్వాయి బిక్షం, జిల్లా ఉపాధ్యక్షులు ఏ రాం సింగ్ , జిల్లా కార్యదర్శులు ఎం. డి సాహెబ్ అలీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థి సంఘం నూతన విద్యా సంవత్సర పోస్టర్ ఆవిష్కరణ:

**యువత విద్యార్థులు ఉద్యమించాలి**

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ**

**అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య .**



**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :16 (అన్వేషనేత్రం):**


బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పోలోజు మహేష్ చారి ఆధ్వర్యంలో బీసీ విద్యార్థి సంఘం నూతన విద్యా సంవత్సర పోస్టర్ ను హైదరాబాదులోనీ బీసీ సంక్షేమ సంఘం కేంద్ర కార్యాలయంలో మంగళవారం నాడు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నేటి యువత సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్ తో పాటు హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పగిళ్ల సతీష్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్, బిసి సేన జాతీయ కార్యదర్శి నరాల రుక్మారావు లు పాల్గొన్నారు..

# సూర్యాపేటలో నాబార్డు జిల్లా కార్యాలయం ప్రారంభం సీజీఎం ఉదయ భాస్కర్

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :16 (అన్వేషనేత్రం):**

సూర్యాపేట జిల్లాలో వ్యవసాయ మరియు గ్రామీణ అభివృద్ధి మరింత వేగవంతం చేసేందుకు నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కార్యాలయాన్ని నాబార్డ్ తెలంగాణ సిజిఎం ఉదయ భాస్కర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గతలో నల్గొండ క్లస్టర్ కింద ఉన్న సూర్యపేటను ఇప్పుడు ప్రత్యేక జిల్లాగా మార్చి నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇందుకుగాను సూర్యాపేట జిల్లా నాబార్డ్ ప్రతినిధిగా డి రవీందర్ నాయక్ ను నియమించినట్టు చెప్పారు. జిల్లాలోని రైతులు మహిళలు సంఘాలు అభ్యున్నతికి



నాబార్డు నిరంతరం కృషి చేస్తుందన్నారు. సూర్యాపేటలో ఫిషరీస్ ,ఎనిమల్ హస్బెండరీ, డైరీ రంగాలలో మూడు రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తున్నాము అని తెలిపారు. మహిళా సంఘాల జీవనోపాదుల కల్పనకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు . కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా వేరుశనగ సాగు వంటి వివిధ వ్యవసాయ రంగంపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. వాతావరణ పరిస్థితుల్లో అనుగుణంగా సాగు పద్ధతులు ప్రోత్సహిస్తూ డిసిసిబి తెలంగాణ గ్రామీణ బ్యాంకు సహకారంతో రైతులకు ఎఫ్పిఓల కు సకాలంలో కేసీసీ, గృహ, వ్యవసాయ రుణాలు అందేలా చర్యలు తీసుకుంటామని సి.జి.ఎమ్ తెలియజేశారు. అనంతరం మున్యా నాయక్ తండా లో ౹ాజుణ్రా శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ ప్రతినిధులు బి. ఉదయ్ భాస్కర్, బి. స్వాతి, డి. రవీందర్ నాయక్, ఎల్. డి.ఎం నాగప్రసాద్ డిసిసిబి సిఈఓ శంకర్రావు, టి.జి.బి చీఫ్ మేనేజర్ అజయ్, కె వి కె సీనియర్ సైంటిస్ట్ నరేష్, ఎన్జీవో ప్రతినిధులు వి రమేష్ ఇన్ అఖిల్ పాల్గొన్నారు.

రేపు (17.06.2026) దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి కార్యక్రమాలు:

మార్నింగ్ వాక్ విత్ పీపుల్

?? ఉదయం 7:00 గంటలకు నేరేడుగొమ్ము మండలం, జోడుబావి తండా గ్రామ పంచాయతీలో మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీల్లో పర్యటిస్తారు. అనంతరం "మహిళ సమాఖ్య భవనం ప్రారంభోత్సవం మరియు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ" కార్యక్రమంలో పాల్గొంటారు.

ఇట్లు..???

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం – దేవరకొండ.



# రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ ఉపాధ్యక్షుడిగా సోమ నరసింహ



**నల్లగొండ, జూన్ 16 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ ఉపాధ్యక్షుడిగా నల్లగొండ జిల్లాకు చెందిన బీజేపీ నాయకుడు సోమ నరసింహను నియమించారు. ఈ మేరకు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యాలయంలో సోమ నరసింహకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సోమ నరసింహ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఊరే లక్ష్మన్, ప్రచార కార్యదర్శి రాచమల్ల వెంకటేష్, అసోసియేట్ కార్యవర్గ సభ్యుడు తేలుకుంట్ల జానయ్య, నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతి, సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. సోమ నరసింహ నియామకంపై పలువురు ఆర్యవైశ్య నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రవీందర్ నాయక్ మృతి పట్ల ఎమ్మెల్యే బాలు నాయక్ సంతాపం



**నల్లగొండ, జూన్ 16 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

చింతపల్లి మండలం రోటిగడ్డ తండ గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నేనావత్ రవీందర్ నాయక్ (45) మృతి పట్ల దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నేనావత్ బాలు నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రవీందర్ నాయక్ మృతి వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే దేవరకొండ ఆసుపత్రికి చేరుకుని ఆయన భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రవీందర్ నాయక్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన అకాల మరణం కుటుంబ సభ్యులతో పాటు పార్టీకి కూడా తీరని లోటని అన్నారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ జడ్పీటీసీ హరినాయక్, మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు నరసింహారెడ్డి, సర్పంచులు అంజయ్య, రాజు, దశరథ్, శ్రీను, మాజీ సర్పంచ్ పూల్ సింగ్, మాజీ ఎంపీటీసీలు పొగాకు శ్రీశైలం, పాల్గొన్నారు.

# ఎంజీయూలో కొత్త కోర్సులు ప్రారంభించాలి: ఏబీవీపీ

**నల్లగొండ, జూన్ 16 (అన్వేషనేత్రం ప్రతినిధి )**

విద్యార్థుల అవసరాలు, భవిష్యత్ ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) యూనివర్సిటీ శాఖ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు మంగళవారం ఉపకులపతి ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఏబీవీపీ యూనివర్సిటీ కార్యదర్శి మోహన్ మాట్లాడుతూ, తెలంగాణలో నాణ్యమైన ఉన్నత విద్య అందిస్తున్న ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఎంజీయూ ఒకటిగా నిలిచిందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న ఏకైక ప్రభుత్వ విశ్వవిద్యాలయంగా వేలాది మంది విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కోర్సులకు తోడు విద్యార్థుల అభిరుచులు, ఉద్యోగ విపణి అవసరాలకు అనుగుణంగా మరిన్ని విద్యా కార్యక్రమాలను ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు.

హిందీ, సంస్కృతం, యోగా, రాజకీయ శాస్త్రంలో ఎంఏ, తత్వశాస్త్రం, సామాజిక శాస్త్రం, సాహిత్యం, జర్నలిజం కోర్సులను ప్రవేశపెట్టాలని కోరారు. అలాగే జంతుశాస్త్రం, సూక్ష్మజీవ



శాస్త్రం, అటవీ శాస్త్రంలో ఎమ్మెస్సీ కోర్సులతో పాటు ఎంఎడ్, బీఎడ్, ఎంపీఎడ్, బీపీఎడ్, బీటెక్ కోర్సులను కూడా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి చౌహాన్, సంపత్, మౌనేష్ చారి, విజయ్, వెంకటేష్, సతీష్, సూర్య, అజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన ఏఎస్ఐ కుటుంబానికి 'చేయూత' ఆర్థిక సహాయం:

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ, జూన్ 16 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

పోలీస్ కుటుంబాలకు అండగా జిల్లా పోలీస్ శాఖ నిలుస్తోందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ తెలిపారు. నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఏఎస్ఐ వెంకటేశ్వర్లు కుటుంబానికి పోలీస్ కార్యాలయంలో రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని 'చేయూత' పథకం కింద అందజేశారు. మృతుడి సతీమణి కళావతి చెక్కును స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి సిబ్బంది కుటుంబం పోలీస్ కుటుంబమేనని పేర్కొన్నారు. విధి నిర్వహణలో లేదా అనారోగ్య కారణాలతో మరణించిన సిబ్బంది కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలవడం శాఖ బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వం ద్వారా అందాల్సిన ఆర్థిక సహాయం, పెన్షన్, ఇతర సంక్షేమ ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏఎస్ఐ వెంకటేశ్వర్లు సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ఎస్పీ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, భవిష్యత్తులో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, అధికారులు, పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :16 (అన్వేషనేత్రం):**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హులు మరియు నకిలీ ఓట్లను తొలగించడమే లక్ష్యంగా దాదాపు 24 సంవత్సరాల తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా




కలెక్టరేట్ కార్యాలయంలో బిఎల్‌ఓల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, నెల రోజుల పాటు నిర్వహించే ఓటరు ప్రత్యేక సవరణ డ్రైవ్‌కు సంబంధించిన విధి విధానాలను వివరించారు. జూన్ 25 నుండి నెల రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమం జూన్ 25 నుండి ప్రారంభమై, జూలై 24 వరకు నెల రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. బిఎల్‌ఓలు ప్రతి ఇంటికి స్వయంగా వెళ్లి 'హౌస్ టు హౌస్' సర్వే నిర్వహిస్తారని ఓటర్ల వివరాలను పరిశీలించి అవసరమైన ఫారాలను అందిస్తారని వివరించారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని క్షేత్రస్థాయిలోనే 'బిఎల్‌ఓ యాప్' ద్వారా ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తారని పేర్కొన్నారు.

ఈ సర్వేలో ప్రధానంగా 2002 నాటికి ఓటరుగా నమోదై, ప్రస్తుతం ఉన్న వారి వివరాలను ధృవీకరిస్తారని, ఒకవేళ 2025 నాటికి ఓటరు జాబితాలో పేరు లేకపోతే, వారిని తల్లి లేదా తండ్రి వివరాలతో మ్యాపింగ్ చేస్తారని స్పష్టం చేశారు. ఓటరు పేరు, తండ్రి పేరు లేదా ఇతర వివరాలు తప్పుగా నమోదై ఉంటే ఈ సవరణల ప్రకారం వాటిని సరిచేస్తారన్నారు. చనిపోయిన వారి పేర్లను, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలను జాబితా నుండి తొలగిస్తారని తెలిపారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉన్నట్లు గుర్తిస్తే, వారికి అధికారులు నోటీసులు జారీ చేస్తారని, నోటీసు అందుకున్న వారు నిర్ణీత గడువులోగా సరైన ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ సరైన సమాధానం లేదా ఆధారాలు ఇవ్వకపోతే ఓటును తొలగిస్తారని చెప్పారు. తుది డ్రాఫ్ట్ జాబితాలో పేరు నమోదైన వారికి మాత్రమే ఓటు హక్కు కల్పిస్తామని, ఇందులో ఏవైనా లోపాలు కనిపిస్తే సంబంధిత ఆర్డీఓలునోటీసులు జారీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు కొత్తగా ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని, కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి లేదా ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చిన వారు తమ అడ్రస్ మార్చుకోవడానికి ఫామ్ 8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇందుకోసం ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గుర్తింపు కార్డులను ఆధారాలుగా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్ ప్రకటించే నాటికి ఈ ప్రక్రియలన్నీ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు.

ఎలాంటి తప్పులు లేని, అత్యంత పారదర్శకమైన సమగ్ర ఓటరు జాబితా తయారీకి బిఎల్‌ఓలు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, ఆర్డీవోలు సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్ వేణు మాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ వి రమేష్, పి వెంకటేశ్వర్లు తహసీల్దార్లు ఏఎల్ఎంటి లు సూపర్వైజర్లు, టెక్నికల్ తదితరులు పాల్గొన్నారు.

# టేకుమట్ల శ్రీ లింగమంతుల స్వామి, చౌడమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాను

## వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్త

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 16 (అన్వేషనేత్రం ):**

టేకుమట్ల శ్రీ లింగమంతుల స్వామి చౌడమ్మ తల్లి పెద్దమ్మతల్లి దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్త అన్నారు. మంగళవారం ఆయన చౌడమ్మ తల్లి లింగమంతుల స్వామి పెద్దమ్మ తల్లి ఆలయాన్ని దర్శించారు . ఆలయ కమిటీ సభ్యులు గట్టు శ్రీనివాస్ గుప్త కు సాదరంగా స్వాగతం పలికి శాలువాతో





సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే శ్రీ లింగమంతుల స్వామి, చౌడమ్మ తల్లి జాతరకు టేకుమట్ల గ్రామం నుంచే కాకుండా పరిసర గ్రామాల నుంచి చుట్టుపక్కల మండలాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో వస్తున్న యాదవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. లింగమంతుల స్వామి ఆశీస్సులతో ఈ ప్రాంతం పాడి పంటలతో అభివృద్ధి చెందాలని అన్నారు. ఆలయం వద్ద నీటి కొరత లేకుండా వుండడం కోసం దాతల సహకారంతో గతంలోనే ఇక్కడ వాటర్ ట్యాంకు నిర్మాణం చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం, మౌలిక వసతుల కల్పనకు తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సహకారంతో ఆలయ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జాల మాణిక్యం, జాల జానకి రాములు, లొడంగి సోమయ్య, జాల వెంకన్న, జాల నరసయ్య, జాల జానయ్య, జాల సైదులు, గ్రామ వార్డు మెంబర్ లు దాసరి శ్రీనివాస్, కాంపాటి రమేష్, దాసరి నర్సయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవ చేయడమే లక్ష్యం... చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి

## మున్సిపల్ సాధారణ సమావేశంలో 12 అజెండా అంశాలకు ఆమోదం

## యూజీడీ పనులపై కౌన్సిలర్ల ఆగ్రహం.





**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ 16(అన్వేషనేత్రం):**

ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మున్సిపల్ పాలక మండలి కట్టుబడి పనిచేస్తోందని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు.సమావేశం ప్రారంభంలో రాష్ట్ర స్థాయిలో 'ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు' అందుకున్న సందర్భంగా చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి, మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డిని సభ్యులు అభినందించారు. అనంతరం అజెండాలో పొందుపరిచిన 12 అంశాలను చర్చించి ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ నివేదిత లక్షాధి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అనంతరం జరిగిన జీరో అవర్‌లో కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పబ్లిక్ హెల్త్ డీఈ రమాదేవిపై పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనుల్లో వేగం, పర్యవేక్షణ పెంచాలని కోరారు.ఈ సందర్భంగా 37 వ వార్డు కౌన్సిలర్ బైరు శైలేందర్ మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టర్లు చేపడుతున్న పనుల్లో నాణ్యత ఉండాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.38 వ వార్డు కౌన్సిలర్ గండూరి రమేష్ మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల నాగార్జున మాట్లాడుతూ యూజీడీ కోసం తవ్విన గుంతలు ఆరు నెలలు పూర్తయినా పునరుద్ధరణ జరగలేదని, ప్రజలు రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కౌన్సిలర్లు ఫోన్ చేసినప్పుడు అధికారులు స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.40 వ వార్డు కౌన్సిలర్ కొణతం రాజేష్ మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో సాంకేతిక ప్రమాణాలు పాటించడం లేదని, ప్రణాళిక లేకుండా మ్యాన్‌హోల్స్ తవ్వుతున్నారని పేర్కొన్నారు.35 వ వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య మాట్లాడుతూ మొదటి విడతలో చేపట్టిన యూజీడీ పనుల అనంతరం రోడ్ల పునరుద్ధరణ సరిగా జరగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న మాట్లాడుతూ తమ వార్డు పూర్తిగా వాణిజ్య ప్రాంతమని, యూజీడీ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు.16 వ వార్డు కౌన్సిలర్ జహీర్ మాట్లాడుతూ జాకీర్ హుస్సేన్ నగర్, శ్రీనగర్ కాలనీల్లో యూజీడీ పైప్‌లైన్ పనులు పూర్తయినా మ్యాన్‌హోల్స్ నిర్మాణం జరగలేదని, ఇంటర్నల్ కనెక్షన్లు ఇవ్వాలని సూచించారు.3 వ వార్డు కౌన్సిలర్ పడిదల సైదులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో నిజమైన నిరుపేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. 18 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తోందని, సూర్యాపేట పట్టణంలో అర్హులైన నిరుపేదలందరికీ పార్టీలకు అతీతంగా ఇండ్ల కేటాయింపులు జరగాలని అన్నారు. అలాగే దోమల నివారణ చర్యలను మరింత విస్తృతంగా చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యలపై అధికారులు స్పందించి దశలవారీగా పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

వార్డు నెంబర్ 47 కుమ్మరి కుంట్ల వేణు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో నిరుపేదలకు ఇవ్వడం జరుగు తుంది అన్నారు ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ యం.డి.షఫీ ఉల్లా,మున్సిపల్ ఇఇ కిరణ్,డి.ఇ.ప్రణయ్ కుమార్,టీపీఓ సోమయ్య,మేనేజర్ బుచ్చి బాబు,ఆర్వో కళ్యాణి,పబ్లిక్ హెల్త్ డి ఇ రమాదేవి,అనిల్, యం.డి.గౌసుద్దిన్ ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్ మున్సిపల్ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

# తెలంగాణలో రహదారుల విప్లవం -- వేల కోట్లతో భారీ అభివృద్ధి పనులు

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ, జూన్ 16 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

తెలంగాణలో రహదారుల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత పెద్ద స్థాయిలో ఒకేసారి వేల కోట్ల రూపాయలతో రహదారి నిర్మాణ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం ) విధానంలో రూ.13 వేల కోట్లతో రహదారుల నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అలాగే హైదరాబాద్--విజయవాడ ఆరు లేన్ల జాతీయ రహదారి విస్తరణకు రూ.10,410 కోట్ల వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని, ఆగస్టులో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. ప్రమాదకర ప్రాంతాల్లో భద్రతా పనుల కోసం రూ.375 కోట్లతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లాలో డ్రై పోర్ట్ ఏర్పాటు కోసం డీపీఆర్ కేంద్రానికి పంపినట్లు మంత్రి వివరించారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సమన్వయం చేసుకుంటూ అమరావతి, బెంగళూరు, మంచిర్యాల--నాగ్‌పూర్ గ్రీన్‌ఫీల్డ్ హైవేలను వేగవంతం



చేస్తున్నామని చెప్పారు. పంచాయతీరాజ్, ఆర్‌డబీ శాఖల్లో రూ.20 వేల కోట్ల విలువైన పనులకు ఇప్పటికే టెండర్లు, ఒప్పందాలు పూర్తై ప్రారంభ దశలో ఉన్నాయని తెలిపారు. గతంలో ఆర్‌డబీ ద్వారా రూ.7,100 కోట్లు, సీఆర్ఐఎఫ్ ద్వారా రూ.2,000 కోట్ల నిధులు కేటాయించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం పెద్దఎత్తున అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో కాంట్రాక్టర్లు సమ్మె ఆలోచనను విరమించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. పనుల కోసం యంత్రాలు సిద్ధం చేసుకుని ముందుకు సాగాలని కోరారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులను వేగవంతం చేస్తున్నామని, ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ ఆర్‌బీఐ గ్యారంటీ ఆధారంగా నిధుల సమీకరణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులకు సహకరించి రాష్ట్ర పురోగతిలో భాగస్వాములు కావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట



# రికొత్త రికార్డు సృష్టించిన రోహిత్ శర్మ




టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ భారత వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత అరుదైన మైలురాయిని అధిగమించి సరికొత్త రికార్డు సృష్టించాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాలలో జరుగుతున్న తొలి వన్డేలో బరిలోకి దిగడం ద్వారా.. భారతదేశం తరఫున అత్యధిక వయసులో వన్డే మ్యాచ్ ఆడిన క్రికెటర్‌గా రోహిత్ నిలిచాడు. ఈ క్రమంలో 39 ఏళ్ల 44 రోజుల వయసున్న రోహిత్.. 1989 నాటి మొహిందర్ అమర్‌నాథ్ (39 ఏళ్ల 36 రోజులు) ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టాడు. టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అరుదైన రికార్డు సాధించాడు. టీమిండియా తరఫున వన్డే మ్యాచ్ ఆడిన అత్యధిక వయస్కుడిగా రికార్డు క్రియేట్ చేశాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాల వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో బరిలోకి దిగిన రోహిత్ శర్మ.. భారత క్రికెట్ చరిత్రలో అత్యధిక వయసులో వన్డే మ్యాచ్ ఆడిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ క్రమంలోనే మోహిందర్ అమర్‌నాథ్‌ను అధిగమించాడు.గతంలో ఈ రికార్డు టీమిండియా మాజీ ప్లేయర్, 1983 వన్డే ప్రపంచకప్ విజేత జట్టు సభ్యుడు మొహిందర్ అమర్‌నాథ్ పేరిట ఉంది. ఆయన 39 ఏళ్ల 36 రోజుల వయసులో 1989లో తన కెరీర్‌లో చివరి వన్డే మ్యాచ్ ఆడారు. తాజాగా ఈ రికార్డును హిట్‌మ్యాన్ అధిగమించాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాలలో జరుగుతున్న తొలి వన్డేలో రోహిత్.. 39 ఏళ్ల 44 రోజుల వయస్సుతో బరిలోకి దిగాడు. 2007లో టీమిండియా తరఫున తొలి మ్యాచ్ ఆడిన రోహిత్.. 19 ఏళ్లుగా జట్టులో కొనసాగుతున్నాడు. 2007లో రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్ అరంగేట్రం చేశాడు. కెరీర్‌లో తొలి నాలుగైదేళ్లు తీవ్ర ఒడిదొడుకులు ఎదుర్కొన్నాడు. టీ20 ప్రపంచకప్ 2007 విన్నింగ్ టీమ్‌లో సభ్యుడిగా ఉన్న అతడు.. ఆ తర్వాత అవకాశాలు కోల్పోయాడు. ముఖ్యంగా వన్డే ప్రపంచకప్ 2011లో జట్టులో చోటు దక్కించుకోలేక నిరాశకు లోనయ్యాడు. ఈ సమయంలో ధోనీ నిర్ణయం రోహిత్ కెరీర్‌ను మలుపుతిప్పింది. అప్పటివరకూ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చే.. హిట్‌మ్యాన్‌ను.. ధోనీ ఓపెనర్‌గా బరిలోకి దించాడు. ఇక అప్పటి నుంచి అతడు వెనక్కి తిరిగి చూసుకోలేదు. కీలక ఆటగాడిగా మారడంతో పాటు.. టీమిండియా మేటి కెప్టెన్‌లలో ఒకడిగా రికార్డు క్రియేట్ చేశాడు.వన్డే ప్రపంచకప్ 2023 భారత్ రన్నరప్‌తో సరిపెట్టుకున్నా రోహిత్ మాత్రం తన నాయకత్వ లక్షణాలతో అదరగొట్టాడు. తన సారథ్యంలో టీమిండియాకు టీ20 ప్రపంచకప్ 2024 టైటిల్ అందించాడు. టీ20, టెస్టులకు గుడ్‌బై చెప్పిన రోహిత్ శర్మ.. ప్రస్తుతం కేవలం వన్డేల్లో మాత్రమే ఆడుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027లో ఆడటమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాడు. వన్డే ప్రపంచకప్ టైటిల్ కల నెరవేరాలంటే రోహిత్ శర్మకు.. వచ్చే 18 నెలలు కీలకం కానుంది.




## టీమిండియా తరఫున డెబ్యూ చేసిన హర్ష్ దూబె , గుర్నూర్ బ్రార్

భారత్, అఫ్ఘానిస్థాన్ మధ్య ధర్మశాల వేదికగా జరగాల్సిన తొలి వన్డే ఎట్టకేలకు ప్రారంభమైంది. వర్షం కారణంగా టాస్ ఆలస్యం కావడంతో మ్యాచ్‌ను ఇరు జట్లకు 25 ఓవర్ల చొప్పున కుదించారు. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ మ్యాచ్ ద్వారా టీమిండియా తరఫున హర్ష్ దూబె, గుర్నూర్ బ్రార్ వన్డేల్లోకి అరంగేట్రం చేయగా.. గాయం తర్వాత రోహిత్ శర్మ రీఎంట్రీ ఇస్తున్నాడు.భారత్, అఫ్ఘానిస్థాన్ జట్ల మధ్య తొలి వన్డే మ్యాచ్ ఎట్టకేలకు ప్రారంభమైంది. నిజానికి ధర్మశాల వేదికగా మధ్యాహ్నం 1.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కావాల్సింది. కానీ వర్షం అంతరాయం కలిగించడంతో టాస్ ఆలస్యమైంది. చివరకు వరుణుడు కరుణించడంతో అంపైర్లు టాస్ వేశారు. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. వర్షం కారణంగా మ్యాచ్‌ను 25 ఓవర్ల చొప్పున కుదించారు.ఈ మ్యాచ్‌లో టీమిండియా తరఫున ఇద్దరు ప్లేయర్లు డెబ్యూ చేశారు. ఐపీఎల్‌లో సత్తాచాటిన హర్ష్ దూబె , గుర్నూర్ బ్రార్.. భారత జట్టు తరఫున తొలి మ్యాచ్ ఆడుతున్నారు. హర్ష్ దూబె ఐపీఎల్ 2026లో సన్ రైజర్స్ తరఫున ఆడాడు. 8 మ్యాచులలో 8 వికెట్లు తీశాడు. యశస్వి జైశ్వాల్, ప్రిన్స్ యాదవ్, కుల్‌దీప్ యాదవ్‌కు తుది జట్టులో చోటు దక్కలేదు. రోహిత్ శర్మతో కలిసి శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్ ప్రారంభించనుండగా.. విరాట్ కోహ్లీ 3వ స్థానంలో ఇషాన్ కిషన్ బ్యాటింగ్‌కు దిగనున్నాడు. మరోవైపు తాము టాస్ గెలిచినా.. తొలుత బౌలింగ్ ఎంచుకునే వాళ్లమని అఫ్ఘానిస్థాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ చెప్పాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA





## కలెక్షన్లలో దూసుకెళ్తున్న పెద్ది

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కించిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పొందుతూ భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ రెస్పాన్స్ అందుకున్న ఈ చిత్రం ఇప్పుడు రామ్ చరణ్ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచే దిశగా అడుగులు వేస్తోంది.ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా సంచలన వసూళ్లు నమోదు చేసిన 'పెద్ది' తాజాగా మరో కీలక మైలురాయిని అందుకుంది. సినిమా విడుదలై తొమ్మిది రోజులు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా కలెక్షన్ల వివరాలను ప్రకటించింది. మేకర్స్ వెల్లడించిన సమాచారం ప్రకారం, 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా తొలి తొమ్మిది రోజుల్లో ఏకంగా రూ.366 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ భారీ వసూళ్లతో రామ్ చరణ్ కెరీర్‌లో 'పెద్ది' రెండో అతిపెద్ద గ్రాసర్‌గా నిలిచింది. ముఖ్యంగా సోలో హీరోగా చరణ్ నటించిన చిత్రాల్లో అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా ఇది రికార్డు సృష్టించింది. గ్రామీణ నేపథ్యం, క్రీడా అంశాలు, భావోద్వేగాలతో కూడిన కథ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది.ప్రస్తుతం వీకెండ్ బుకింగ్స్ కూడా ఆశాజనకంగా ఉన్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'పెద్ది' త్వరలోనే రూ.400 కోట్ల గ్రాస్ క్లబ్‌లోకి చేరడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వీకెండ్ ముగిసే నాటికి ఈ చిత్రం 400 కోట్ల మార్కును అందుకుంటుందా లేదా అనే అంశంపై సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ప్రస్తుతం మార్కెట్‌లో పెద్ద సినిమాల పోటీ లేకపోవడం, కుటుంబ ప్రేక్షకుల మద్దతు కొనసాగుతుండటం 'పెద్ది'కి అదనపు బలంగా మారింది.ఈ చిత్రంలో రామ్ చరణ్ నటనకు ప్రేక్షకులతో పాటు విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు లభిస్తున్నాయి. పాత్రలో ఆయన చూపించిన భావోద్వేగాలు, క్రీడాకారుడిగా చేసిన పరివర్తన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా కథను తెరకెక్కించిన తీరు కూడా ప్రత్యేక ప్రశంసలు అందుకుంటోంది.

## ఓ సుకుమారి... టీజర్ విడుదల

తిరువీర్, ఐశ్వర్య రాజేశ్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓ..! సుకుమారి'. భరత్‌దర్శన్ దర్శకుడు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రమిది. మహేశ్వరరెడ్డి మూలి నిర్మిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శనివారం టీజర్ విడుదలైంది. ఒక్క నిజం దాచి పెట్టి కథానాయకుడిగా పెళ్లి చేస్తే ఏం జరిగిందన్న ఆసక్తికర అంశానికి వినోదాన్ని జోడించి ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఝాన్సీ, మురళీధర్‌గౌడ్, ఆనంద్, అంజిమామ, శివానంద్, కోట జయరామ్ తదితరులు నటిస్తున్నారు.





## హాలీవుడ్‌లో మైఖేల్ మూవీ చరిత్ర

పాప్ సింగర్ మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన బయోపిక్ 'మైఖేల్' ప్రపంచవ్యాప్తంగా సరికొత్త రికార్డులు సృష్టించింది. ఇప్పటివరకు మ్యూజిక్ బయోపిక్ చిత్రాలలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా ఉన్న 'బోహేమియన్ రాప్సోడి' రికార్డును ఈ చిత్రం తాజాగా దాటేసింది. హాలీవుడ్ మీడియా కథనాల ప్రకారం, 'మైఖేల్' సినిమా ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 911.9 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,673 కోట్లు) భారీ వసూళ్లను రాబట్టింది. దీంతో గతంలో 910.9 మిలియన్ డాలర్ల లైఫ్‌టైమ్ కలెక్షన్లతో అగ్రస్థానంలో ఉన్న 'బోహేమియన్ రాప్సోడి'ని ఇది వెనక్కి నెట్టి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మరోవైపు 2022లో వచ్చిన ఎల్విస్ ప్రెస్లీ బయోపిక్ 'ఎల్విస్' రికార్డులను కూడా ఈ చిత్రం బద్దలు కొట్టింది. ఈ సినిమాకు ఆంటోయిన్ ఫుక్వా దర్శకత్వం వహించగా.. జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్‌లో నటించాడు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434